క్లుప్తంగా

స్నేహితుడికి చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపల సింగారం ఆవాస గ్రామం మిట్టగూడెంకు చెందిన ఉల్లెందుల రాజా అనారోగ్యంతో మంచం పట్టాడు. అతనితో పాటు 2003 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన స్నేహితులంతా కలిసి రూ. 21 వేల ఆర్థికసాయాన్ని శుక్రవారం రాజాకు అందజేశారు. కార్యక్రమంలో నాగిరెడ్డి, అంజన్‌బాబు, సుధాకర్‌రెడ్డి, జోజిరెడ్డి, క్రాంతికుమార్, లెనిన్, తదితరులు ఉన్నారు.

ఆలయ కమిటీ ఎన్నిక



నూతన కమిటీకి నియామకపత్రం అందజేస్తున్న ఈఓ కొండారెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని లింగగిరిలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా ఎల్లంశెట్టి మంగులు, కమిటీ సభ్యులును ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీకి నియామక పత్రాలను ఈఓ గుజ్జుల కొండారెడ్డి అందజేశారు. ఒక సంవత్సరం పాటు నూతన కమిటీ కొనసాగుతుందని ఈఓ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, అర్చకులు దామెదరాచార్యులు, రాఘవయ్య, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

రెడ్డి నిత్యాన్నదాన సత్రం అభివృద్ధికి సహకరించాలి

మఠంపల్లి : మట్టపల్లిలో గల రెడ్డి నిత్యాన్నదాన సత్రం అభివృద్ధికి దాతలు సహకరించాలని సత్రం కమిటీ అధ్యక్షుడు సాముల వెంకటేశ్వర రెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక సత్రంలో నిర్వహించిన సత్రం కమిటీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మే నెల 11, 12 తేదీల్లో జరిగే శ్రీలక్ష్మీనరసింహస్వామి వార్షిక కల్యాణం నాటికి ఫంక్షన్ హాల్ నిర్మాణం పూర్తి గావించి ప్రారంభించి కల్యాణానికి వచ్చే భక్తులకు దాతల సహకారంతో భోజన వసతి కల్పించాలని తీర్మానించి ఆమోదించినట్లు తెలిపారు. సమావేశంలో సత్రం కమిటీ సభ్యులు చిట్టెంరెడ్డి నాగిరెడ్డి, సుంకా చౌదరిరెడ్డి, వి.శంభిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాగలక్ష్మి, ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా తాగునీటి బోరు ఏర్పాటు



బోరు ఏర్పాటు చేయిస్తున్న బాబునాయక్, గ్రామస్తులు

మఠంపల్లి : మండలంలోని మంచ్యాతండాలో తాగునీటి ఎద్దడి ఏర్పడింది. దీంతో స్థానిక చర్చి పాస్టర్ సపావత్ నతానియేల్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన యూత్ నాయకుడు మాలోతు బాబునాయక్ తన సొంత ఖర్చులతో శుక్రవారం మంచినీటి బోరు వేయించారు. ఈ సందర్భంగా బాబునాయక్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్యా రాయసెల్, పాస్టర్ నతానియేల్, బాబునాయక్, సుమన్‌నాయక్, రాజానాయక్, రవి, శ్రీను తదితరులు ఉన్నారు.


సీతారామచంద్రస్వామి ఆలయ చైర్మన్‌గా సుబ్బారెడ్డి



చైర్మన్, వైస్ చైర్మన్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

కోదాడరూరల్ : మండలంలోని రామలక్ష్మీపురంలో గల సీతారాంచంద్రస్వామి ఆలయ చైర్మన్‌గా కొప్పుల సుబ్బారెడ్డి, వైస్ చైర్మన్‌గా అన్నెం నరసింహారెడ్డిని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని అన్నారు. అనంతరం వారిని గ్రామస్తులు సన్మానించారు.

సువెన్ కంపెనీ సేవలు అభినందనీయం



విద్యార్థులకు షూ, టై, బెల్ట్ అందజేస్తున్న సువెన్ కంపెనీ ప్రతినిధులు

మునగాల : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సువెన్ ఫార్మాస్యూటికల్ కంపెనీ అందిస్తున్న సేవలు అభినందనీయమని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి అన్నారు. శుక్రవారం మండలంలోని నర్సింహులగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సువెన్ కంపెనీ ప్రతినిధులు అక్షర ఫౌండేషన్ సహకారంతో షూ, టై, బెల్ట్, నోటు పుస్తకాలు, పరీక్ష ప్యాడ్లు, స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడారు. ప్రధానోపాధ్యాయురాలు జి.అనురాధ, ఉపాధ్యాయులు గోళ్లమూడి రమేష్‌బాబు, శ్రీనివాసరావు, ప్రకాశం, హరికృష్ణ, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

కళ తప్పిన చెరువు కట్ట

- కూలిన మర్రి వృక్షం

నడిగూడెం : మండలంలోని రామాపురం సమీపాన గల చెరువు కట్టపై మర్రి వృక్షం కూలడంతో కట్ట కళ తప్పింది. చెరువు కట్టపై 120 ఏళ్ల నాటి మర్రి వృక్షం ఉంది. ఈ మర్రిచెట్టు భారీ ఊడలతో దాదాపు 1.5 ఎకరాల వరకు విస్తరించి ఉంది. బాటసారులకు, చుట్టుపక్కల పొలాల రైతులకు నీడనిస్తూ కల్పవృక్షంలా మారిన ఈ చెట్టు సముదాయం గతేడాది కురిసిన వర్షాలకు ఒకవైపు సగం వరకు కూలి చెరువులోకి వాలింది. ఏళ్లనాటి ఇలాంటి మహావృక్షాలను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.



రామాపురంలో చెరువులోకి కూలిన 120 ఏళ్ల నాటి మర్రిచెట్టు



మరోపక్క కనిపిస్తున్న మర్రిచెట్టు సముదాయం

వసతుల కల్పనలో అధికారులు విఫలం

- త్రిపురవరం పదవ తరగతి పరీక్ష కేంద్రంలో విరిగిపోయిన బల్లాలు
- పరీక్ష రాసేందుకు ఇబ్బంది పడిన విద్యార్థులు
- వెంటనే మరో పాఠశాల నుంచి బెంచీలు తెప్పించిన అధికారులు

అనంతగిరి: మండలంలోని త్రిపురవరం జెడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రంలో వసతుల కల్పనలో అధికారులు విఫలమయ్యారు. ఈ కేంద్రంలో శుక్రవారం తొలి రోజు తెలుగు పరీక్ష జరిగింది. ఈ సెంటర్‌లో 137 మంది విద్యార్థులకు 137 మంది హాజరయ్యారు. విద్యార్థులకు చెక్కలు విరిగిపోయిన బెంచీలు వేయడంతో కూర్చునేందుకు వాటిపై ప్యాడ్లు పెట్టుకుని పరీక్ష రాసేందుకు ఇబ్బందులు పడ్డారు. కొందరు విద్యార్థులు బెంచీలు సరిగ్గా లేకపోవడంతో పరీక్షల నిర్వహణాధికారి దృష్టికి తీసుకువెళ్లారు. విషయం మండల ఎంఈఓ దృష్టికి చేరడంతో ఒక్కపక్క పరీక్షలు జరుగుతుండగానే హుటాహుటిన ఇదే మండల పరిధిలోని అమీనాబాద్ పాఠశాల నుంచి ట్రాక్టర్ ద్వారా బెంచీలు తెప్పించారు.



అమీనాబాద్ నుంచి త్రిపురవరం పరీక్ష కేంద్రానికి తరలిస్తున్న బెంచీలు

బెంచీలు మార్పించాం

త్రిపురవరం పరిక్షా కేంద్రంలో కొన్ని బేంచీలు అసౌకర్యంగా ఉన్నట్లు మా దృష్టికి వచ్చింది. వెంటనే బేంచీలను అమీనాబాద్ పాఠశాల నుండి తెప్పించాం. విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశాం.

– తల్లాడ శ్రీనివాసరావు, ఎంఈఓ

వైభవంగా బొడ్రాయి వార్షికోత్సవం

కోదాడ రూరల్ : కోదాడ పట్టణంలో గ్రామదేవత నాభిశిల (బొడ్రాయి) ఏడవ వార్షికోత్సవాన్ని శుక్రవారం వేద పండితుల వేదమంత్రోచ్చారణల నడుమ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు జలబిందెలతో పెద్దఎత్తున తరలివచ్చి బొడ్రాయికి అభిషేకం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు-శ్రీదేవి దంపతులు పీటలపై కూర్చొని బొడ్రాయి వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కోదాడ పట్టణ నలుమూలల నుంచి మహిళలు పెద్దఎత్తున తరలి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బొడ్రాయి ప్రతిష్ఠ కమిటీ సభ్యుల, ముత్యాలమ్మ కమిటీ సభ్యులు, రైతు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కోదాడ రూరల్ : గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్లకుంటలో కోదాడ మార్కెట్ కమిటీ ఆర్థిక సహకారంతో జిల్లా పశు సంవర్ధక శాఖ సౌజన్యంతో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. అనంతరం మందులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, మార్కెట్ కమిటీ కార్యదర్శి, డైరెక్టర్లు, డాక్టర్ సురేంద్ర, సిబ్బంది అరుణ, శ్రీను, ప్రసాద్, ఆదినారాయణ, రైతులు పాల్గొన్నారు.



మందులు అందజేస్తున్న తిరుపతమ్మ

విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు

మఠంపల్లి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది విధులకు ఆటంకం కలిగించిన ఎలక్ట్రానిక్ మీడియా విలేకరితోపాటు, కార్యాలయంలోని ఫొటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన మరో విలేకరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. మఠంపల్లికి చెందిన ఓ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరి శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోకి అనుమతి లేకుండా వెళ్లి సిబ్బంది విధులకు ఆటంకం కలిగించాడు. అంతేకాకుండా కార్యాలయంలో ఫొటోలు, వీడియోలు తీసి మరో విలేకరికి పంపించాడు. అతను వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నాడని తహసీల్దార్ మంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఇరువురు విలేకరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆరుగురు జూదరులపై..

గరిడేపల్లి : జూదం ఆడుతున్న ఆరుగురిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎస్ఐ చలిగంటి నరేష్ తెలిపిన వివరాలు.. గరిడేపల్లి మండల కేంద్రంలోని పలుగురాయి డొంక దారిలో జూదం ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు దాడులు చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వారి వద్ద నుంచి మూడు బైక్‌లు, ఐదు మొబైల్ ఫోన్లు, రూ.3490 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

30న పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనం



కరపత్రం ఆవిష్కరిస్తున్న ధర్మకర్త, తదితరులు

కోదాడ : పట్టణ పరిధిలోని గుంటి రఘునాథస్వామి ఆలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 30న పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త గుడుగుంట్ల రంగయ్య తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఆలయంలో వేడుకల కరపత్రాన్ని కవులు, పూజారులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి హాజరవుతారన్నారు. పట్టణ ప్రముఖులు, కవులు, భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు 94400 33633 నంబర్‌కు ఫోన్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అర్చకులు రాఘవాచార్యులు, కోదాడ రచయితల సంఘం అధ్యక్షుడు పుప్పాల కృష్ణమూర్తి, శేకు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ గిరిబాబు

చిలుకూరు : మండలంలోని బేతవోలులో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఎంపీడీఓ గిరిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజల దాహార్తి తీర్చేందుకు గ్రామాల్లో స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న జైపాల్‌రెడ్డి

మునగాల : మండలంలోని విజయరాఘవపురంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు కాసర్ల బోస్, మండల ప్రధాన కార్యదర్శి కొక్కు లక్ష్మీనారాయణ, నాయకులు పిచ్చయ్య, మల్సూర్, నాగేశ్వరరావు, తక్కెళ్లపాటి సాయి, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సహకారంతో అభివృద్ధి

చిలుకూరు : రైతుల సహకారంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధి చెందుతోందని చిలుకూరు పీఏసీఎస్ చైర్మన్ అలసకాని జనార్దన్ అన్నారు. శుక్రవారం చిలుకూరు ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి రాయితీ పొందాలని సూచించారు. చిలుకూరు సహకార సంఘం రాష్ట్రంలో ఆదర్శ సంఘంగా నిలుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ గన్నా పద్మావతి, సీఈఓ చిలువేరు లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

కోదాడ : పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. కోదాడ పట్టణంలో అధికారులు 11 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి నోపే మొత్తం 2343 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా నలుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

మూడు కేంద్రాల్లో పరీక్షలు..

హుజూర్‌నగర్ : పట్టణంలో మూడు కేంద్రాల్లో పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మొత్తం 668 మందికి గాను శుక్రవారం తొలి రోజు 667 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. వీవీఎం స్కూల్‌లో 234 మందికి వందశాతం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 220 మందికి 219 మంది విద్యార్థులు, చైతన్య హైస్కూల్‌లో 214 విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ సైదానాయక్ తెలిపారు. పరీక్షల నిర్వాహణకు 36 మంది ఇన్విజిలేటర్లు, ముగ్గురు చీఫ్ సూపరింటెండెంట్లు, ముగ్గురు డిపార్టుమెంటల్ ఆఫీసర్లు పరీక్షల విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ ముత్తయ్య పేర్కొన్నారు.

ఐదుగురు విద్యార్థులు గైర్హాజరు

చిలుకూరు : మండల కేంద్రంలో రెండు పదవ తరగతి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 177 మంది విద్యార్థులకు గాను ఒకరు పరీక్షకు హాజరు కాలేదు. గ్లోబస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో 205 మంది విద్యార్థులకు గాను నలుగురు విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను ఎంఈఓ గురవయ్య పరిశీలించారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : పట్టణంలో పదవ తరగతి పరీక్షకు మూడు కేంద్రాలు ఏర్పాటు చేశారు. 580 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా శుక్రవారం తొలి రోజు తెలుగు పరీక్షకు ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు మండల విద్యాధికారి పి.సత్యనారాయణరెడ్డి తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 220 మంది విద్యార్థులు, ప్రగతి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో 197 మంది విద్యార్థులకు వందశాతం హాజరు కాగా, శ్రీవాణి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో 163 మంది విద్యార్థులకు ఒక్క విద్యార్థి మాత్రమే గైర్హాజరు అయినట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌నాయక్ పర్యవేక్షణలో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు.



గరిడేపల్లిలో విద్యార్థులను తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి పంపుతున్న సిబ్బంది

మునగాల : మండలంలో రెండు కేంద్రాల్లో శుక్రవారం పదవ తరగతి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 309 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా మండల కేంద్రంలోని న్యూప్రభ్య పాఠశాలలో ఒక విద్యార్థి గైర్హాజరు అయినట్లు మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు తెలిపారు.

పరీక్షా కేంద్రాల పరిశీలన..

గరిడేపల్లి : మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలకు రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. శుక్రవారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 131 మంది విద్యార్థులకు వంద శాతం విద్యార్థులు హాజరు కాగా, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 104 మంది విద్యార్థులకు ఒక విద్యార్థి హాజరు కాలేదు. పరీక్ష కేంద్రాన్ని ఎంఈఓ చత్రునాయక్, ఎస్ఐ చలికంటి నరేష్ పరిశీలించారు.

సహాయకురాలితో పరీక్షకు హాజరు

అనంతగిరి : మండలంలోని పాతగోల్‌తండాకు చెందిన దివ్యాంగురాలు, విద్యార్థిని భూక్యా పావని శుక్రవారం త్రిపురవరం పరీక్షా కేంద్రంలో జరిగిన పరీక్షకు సహాయకురాలితో హాజరైంది. పావని వాయిలసింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోపదవ తరగతి చదువుతోంది. తనకు అంగవైకల్యం ఉండడంతో తన పరీక్షలు సహాయకురాలు రాసేందుకు అనుమతి ఇవ్వాలంటూ డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్(డీజీఈ)కి దరఖాస్తు చేసుకోగా అధికారులు అనుమతి ఇచ్చినట్లు పావని తెలిపింది. అదే పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గరిడేపల్లి స్పందన తనకు పరీక్షలు రాసేందుకు సహకరిస్తున్నట్లు పేర్కొంది.

నడిగూడెం : మండల కేంద్రంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. బాలుర ఉన్నత పాఠశాలలో 147 మంది విద్యార్థులకు గాను ఒక విద్యార్థి గైర్హాజరు కాగా, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 115 మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాధికారి బి.ఉపేందర్‌రావు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, స్థానిక ఎస్ఐ అజయ్‌కుమార్ పర్యవేక్షించారు.

డీసీఎంలో పరీక్ష కేంద్రానికి..

- ఎర్రటి ఎండకు టెన్త్ విద్యార్థులకు తప్పని తిప్పలు

చిలుకూరు : టెన్త్ విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతగా పరీక్షలు రాయడం ఒక ఎత్తైతే.. పరీక్ష కేంద్రాలకు చేరుకోవడం మరో సమస్యగా మారింది. పదో తరగతి పరీక్షల ప్రారంభం రోజైన శుక్రవారం చిలుకూరులో విద్యార్థులకు ఇబ్బందులు తప్పలేదు. చిలుకురు మండల పరిధిలోని అక్షర పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో కొనసాగుతున్న ఎస్సీ బాలుర గురుకులానికి చెందిన టెన్త్ విద్యార్థులకు చిలుకూరు జెడ్పీహెచ్ఎస్, గ్లోబల్ స్కూల్‌లో సెంటర్లు పడ్డాయి. ఇందులో గ్లోబల్ స్కూల్ సెంటర్ దగ్గరలో ఉండగా చిలుకూరు సెంటర్ మాత్రం ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఈ కేంద్రాలకు వచ్చే 70 మంది విద్యార్థులను మొదటి రోజులో టాప్‌లేని డీసీఎంలో తీసుకొచ్చారు. దీంతో వచ్చేటప్పుడు పోయేటప్పుడు ఎండకు తట్టుకోలేకపోయామని, అధికారులు స్పందించి తమను బస్సుల్లో పరీక్షా కేంద్రాలకు తీసుకెళ్లాలని విద్యార్థులు కోరుతున్నారు.



పరీక్ష రాసేందుకు టాప్‌లేని డీసీఎంలో చిలుకూరుకు వస్తున్న గురుకులం విద్యార్థులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



మాట్లాడుతున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆనందరెడ్డి

హుజూర్‌నగర్ : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని హుజూర్‌నగర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆనందరెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకొని హుజూర్‌నగర్ పట్టణంలోని అటవీ శాఖ కార్యాలయంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని, అవి చెట్లుగా మారేవరకు వాటిని సంరక్షించాలన్నారు. అటవీ శాతాన్ని పెంచి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. అటవీశాఖ అధికారులు గోవర్ధన్, క్రాంతి, నర్సింహారావు, ప్రదీప్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు బేతం రామాంజిరెడ్డి, వెంకీ, ప్రసాదరావు, గోపి, గిరీష్, సుబ్రహ్మణ్యం, వి.నాగేశ్వరరావు, సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారా.. అడ్డుపడుతున్నారా!



పరీక్షా కేంద్రం గేటు ఎదుట నిలిపిన పోలీస్ వాహనం

కోదాడ: పదో తరగతి పరీక్షల మొదటి రోజైన శుక్రవారం కోదాడ ట్రాఫిక్ పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు తావిస్తోంది. కోదాడ పట్టణంలోని బాలుర పాఠశాలలో పరీక్ష పూర్తయిన తర్వాత కేంద్రం నుంచి విద్యార్థులు బయటకు వచ్చే సమయంలో ట్రాఫిక్ వాహనాన్ని తీసుకొచ్చి పాఠశాల గేటు ముందు దారికి అడ్డుగా పెట్టారు. దీంతో రోడ్డు మీద వచ్చే వాహనదారులతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. పోలీసులు మాత్రం తమ వాహనాన్ని పక్కకు తీయకుండా బోద్యం చూడసాగారు.

ఘనంగా లక్ష కుంకుమార్చన

మేళ్లచెరువు : మండల కేంద్రం పరిధిలోని మైహోం సిమెంట్ పరిశ్రమలో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహోత్సవాల్లో భాగంగా శుక్రవారం లక్ష కుంకుమార్చనను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన హవనము, హనుమద్వాహనసేవ, ఎదుర్కోలు ఉత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మైహోం గ్రూప్ చైర్మన్ జూపల్లి రామేశ్వరరావు, శ్రీకుమారి దంపతులు, మునగాల రామ్మోహన్‌రావు అరుణ దంపతులు, యూనిట్ హెడ్ శ్రీనివాసరావు, భక్తులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న మైహోం చైర్మన్ జూపల్లి రామేశ్వరరావు

సైబర్ నేరాలపై అవగాహన

చిలుకూరు : సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని చిలుకూరు ఎస్ఐ సురభి రాంబాబుగౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో డ్రగ్స్, షీటీం, సైబర్ నేరాలపై పోలీస్ కళాజాతా బంధ్యం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు అవసరం మేరకు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడి మోసపోవద్దని అన్నారు. సైబర్ నేరాలు గురైతే 1930కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కేశవరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, కళాజాత బృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, గోపయ్యచారి, పోలీస్ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీనగర్ కాలనీలోని మజీద్ -మిర్ తాహేర్ అలిలో శుక్రవారం పట్టణ గౌడ సొసైటీ అధ్యక్షుడు వి.కృష్ణగౌడ్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, మత పెద్దలు ముక్తిసాబ్, ఖాసీంఖాన్, ఖాసీంఅలీ, ఆసిఫ్, మీరావాలి, సత్తార్, రఫీ, రసూల్, అబ్దుల్లా, వెంకటేశ్వర్లు, రమేష్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి బియ్యం అందజేత

మునగాల : మండలంలోని నర్సింహాపురంలో నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ లాల్‌బి ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందింది. ఆమె దశదిన కర్మ సందర్భంగా శుక్రవారం టీడీపీ నియోజకవర్గ నాయకుడు ఓరుగంటి ప్రభాకర్ 50 కేజీల బియ్యం అందజేశారు. సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ, ముస్లిం మతపెద్దలు షేక్ అజీజ్‌మియా, షేక్ హుస్సేన్‌మియా, మదార్‌సాహెబ్, బాబా, రెహమాన్ జానీబీ, ఇమాంబి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చిలుకూరు : మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామానికి చెందిన షేక్ ఫర్వీన్ అనారోగ్యానికి గురికావడంతో వైద్యఖర్చుల నిమిత్తం ఆమెకు శుక్రవారం మౌలానా, మైబుబీ చారిటబుల్ ట్రస్టు తరఫున రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్ పర్సన్ షేక్ మధునా బేగం, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, గ్రామపెద్దలు నంద్యాల వీరారెడ్డి, జానీపాషా, తోడేటి నాగరాజు, షేక్ బషీర్, ఖైఫ్, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

నేరేడుచర్ల : రాష్ట్రంలో అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాల ధనుంజయనాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నేరేడుచర్లలోని సీపీఐ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని కోరారు. పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు రిటైర్మెంటు బెన్‌ఫిట్స్ ఇవ్వాలని కోరారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు డి.లింగానాయక్ తదితరులు ఉన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

నడిగూడెం : ప్రస్తుత వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంపీడీఓ దాసరి సంజీవయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో పంచాయతీ కార్యదర్శి ఎలకా ఉమారాణి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఉమారాణిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఎంపీఓ విజయకుమారి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకం వర్తింపజేయాలి

నడిగూడెం : అగ్రవర్ణ పేదలకు రాజీవ్ యువ వికాసం పథకం వర్తింపజేయాలని ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు నూనె నాగన్న ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో సమావేశంలో మాట్లాడారు. అగ్రవర్ణాలలో కూడా అనేక మంది పేదలున్నారని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోదాడరూరల్ : విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున కోదాడ మండల పరిధిలోని గుడిబండ, అడ్లూరులో శనివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ రూరల్ ఏఈ సైదా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి

నేరేడుచర్ల : కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం నేరేడుచర్ల మండలం జానలదిన్నె గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకొని మాట్లాడారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు జిలకర రామస్వామి, రమావత్ అశోక్‌నాయక్, నాగార్జున తదితరులు ఉన్నారు.

బూరుగడ్డ ఆలయంలో పంచామృతాభిషేకం

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం సహస్రనామ కుంకుమార్చనను ఘనంగా నిర్వహించారు. స్వామి వార్లకు పంచామృతాలతో అభిషేకం, శ్రీగోదాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. కాగా, ఆలయంలో ఒక సంవత్సరం (2025–2026) కాల పరిమితితో లడ్డూ, పులిహోర అమ్ముకునేందుకు బుశ్య శ్వేతకు రూ.35 వేలకు కాంట్రాక్ట్ ఇచ్చినట్లు ఈఓ ఎంపీ లక్ష్మణరావు తెలిపారు. ఆలయ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, అర్చకులు, ధర్మకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.